



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 317 శుక్రవారం 05-12-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## ఎర్రబస్సు రావడమే కష్టమన్నారు - ఇప్పుడు ఏకంగా

# ఎయిర్ బస్ తీసుకొస్తున్నాం

**గత రెండేళ్లుగా ఒక్క రోజూ సెలవు తీసుకోకుండా పని చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ ముందుకెళు_న్నామని తెలిపారు.**



- రేవంత్ రెడ్డి
- ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- రూ.18.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులకుశంకుస్థాప
- ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ప్రసంగం

ప్రజల దీవెన, దేవుడి సంకల్పం : ప్రజలు తెచ్చుకున్న ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సంక్షేమం - అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నామని అన్నారు. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం ప్రజల దీవెన, దేవుడి సంకల్పమని పేర్కొన్నారు. వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదని, ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశామని ఆరోపించారు. ఎర్రబస్సు రావడమే కష్టమన్నారు - ఇప్పుడు ఏకంగా ఎయిర్ బస్ తీసుకొస్తున్నాం : రేవంత్ రెడ్డి ˇత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించాను : ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో గత పదేళ్లలో అది నెరవేరలేదని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047

మిగతా 2లో



## పంచాయతీ ఎన్నికలు - రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**-ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో పిటిషన్‌లు దాఖలు -**

**-పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం**

ఎన్నికల ప్రక్రియ మొదలయ్యాక అందులో జోక్యం చేసుకోవడానికి రాజ్యాంగ నిషేధం ఉందని, ఎన్నికలకు ముందు తరువాత మాత్రమే జోక్యం చేసుకోగలమని హైకోర్టు తేల్చి చెప్పింది. రాజ్యాంగం ప్రకారం ఎన్నికల ప్రక్రియలో కోర్టుల జోక్యంపై స్పష్టమైన నిషేధం ఉందని తెలిపింది. రాష్ట్ర విభజన తరువాత పంచాయతీల విభజన జరిగిందని, ఈ సందర్భంగా జనాభా లెక్కలు కూడా మారినా ప్రభుత్వం మాత్రం నీటన్నింటినీ పరిశీలించకుండా 2011 జనాభా గణాంకాలనే పరిగణనలోకి తీసుకుందని పేర్కొంది. నవంబరు 25 ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిందని, ఇప్పటికే మొదటి రెండు విడతలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ కూడా జరిగిందని, అందువల్ల ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో జోక్యం చేసుకోలేమంది అయితే సంబంధిత వర్గాలకు చెందిన జనాభా లేకపోయినా రిజర్వేషన్లు కేటాయింపు జరిగిన పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే అంశాన్ని ప్రస్తుత ఎన్నికల ప్రక్రియ ముగిశాక ప్రభుత్వంతో చర్చించి ఎన్నికలు జరపనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన హామీని నమోదు చేస్తూ పిటిషన్లపై విచారణను మూసివేసింది.

వార్డుమెంబర్లు, సర్పంచుల రిజర్వేషన్లు సరిగ్గా లేవంటూ వేర్వేరుగా దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం విచారణ చేపట్టింది. 2011లో ఉన్న పంచాయతీల విభజన జరిగాక కొన్ని పంచాయతీల్లో ఎస్టీలున్నారని.

మిగతా 2లో



## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ: కేంద్రం

**2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారతీయులను బహిష్కరించిన అమెరికా**


**ఈ ఏడాదిలోనే 3,258 మందిని వెనక్కి పంపినట్లు వెల్లడి**

**రాజ్యసభలో వివరాలు తెలిపిన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్**

**బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి**

2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారత పౌరులను అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరిలో ఈ ఏడాది (2025) జనవరి నుంచి ఇప్పటివరకు 3,258 మందిని వెనక్కి పంపినట్లు తెలిపింది. ఇవాళ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.మంత్రి అందించిన వివరాల ప్రకారం.. 2023లో 617 మంది, 2024లో 1,368 మంది భారతీయులను అమెరికా బహిష్కరించింది. ఈ ఏడాది వెనక్కి వచ్చిన 3,258 మందిలో 2,032 మంది (సుమారు 62.3 శాతం) సాధారణ కమర్షియల్ విమానాల్లో రాగా, మిగిలిన 1,226 మందిని (37.6 శాతం) యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రత్యేక చార్టర్ విమానాల్లో భారత్‌కు పంపించారు.ఈ బహిష్కరణల

## ప్రపంచాన్ని వణికిస్తున్న మలేరియా... 2024లో 6.10 లక్షల మంది మృతి




**2024లో ప్రపంచవ్యాప్తంగా 28.2 కోట్ల మలేరియా కేసులు**

**మలేరియా కారణంగా 6.10 లక్షల మంది మృతి..**

**వీరిలో అత్యధికులు చిన్నారులే**

**మందులకు లొంగని మలేరియా.. పెరుగుతున్న డ్రగ్ రెసిస్టెన్స్ పెనుసవాల్**

ఆగ్నేయాసియాలో అత్యధిక కేసులు, మరణాలు భారత్‌లోనేనని వెల్లడి ప్రపంచవ్యాప్తంగా మలేరియా మహమ్మారి మళ్లీ పంజా విసురుతోంది. 2024లో దాదాపు 28.2


మిగతా 2లో

## రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం.. మేం వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం తక్కువ ధరకు విక్రయించిన భూములను వెనక్కి తీసుకుంటామని, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్


మిగతా 2లో



## నాలుగేళ్ల తర్వాత భారత్‌కు పుతిన్- ఘన స్వాగతం పలికిన ప్రధాని మోదీ

**-ఢిల్లీ పాలం విమానాశ్రయంలో పుతిన్‌కు ఘన స్వాగతం**

**- 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న పుతిన్**



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...

**-ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకర కాల్పులు**

**-బీజాపూర్ జిల్లాలో భీకర పోరుల ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు కూడా వీరమరణం**

**-ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలతో బుధవారం జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు మరణించారు. ఈ భీకర కాల్పుల్లో ముగ్గురు భద్రతా సిబ్బంది కూడా వీరమరణం పొందారు. ఈ ఏడాది బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు ఇదే అతిపెద్ద నష్టమని అధికారులు

మిగతా 2లో

# ఎర్రబస్సు రావడమే కష్టమన్నారు

# ఇప్పుడు ఏకంగా ఎయిర్ బస్ తీసుకొస్తున్నాం

డాక్యుమెంటరీ రూపొందించామని, పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం పనులు ప్రారంభం అవుతాయని, ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై తాను పోరాటం ప్రారంభించానని తెలిపారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టానని గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు త్వరలోనే మరోసారి వచ్చి పనులను సమీక్షిస్తానని అన్నారు."దేశం నలుమూలల నుంచి ఆదిలాబాద్‌కు వస్తున్నారు. వాళ్లు రావాలంటే కష్టంగా ఉంది. అందుకే మనకు ఎయిర్ పోర్టు ఉండాలని ఆలోచన చేశాం. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి పరిశ్రమలు తీసుకొచ్చేలా చేస్తాం. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తాం."- రేవంత్ రెడ్డి, సీఎం40 వేల ఉద్యోగాల భర్తీని చేపడతాం : ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జిల్లా నేతలంతా కలిసి వర్సిటీకి స్థలాన్ని ఎంపిక చేస్తే వెంటనే మంజూరు చేస్తామని అన్నారు. ఇంద్రవెల్లిలో నిర్మించి కుమురంభీం వర్సిటీ అని పేరు బాగుంటుందని సూచన చేస్తున్నానని, ఈ ప్రభుత్వం ఇప్పటికే 61 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని అన్నారు. త్వరలోనే మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి కార్యాచరణ చేపడతామని, ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే 40 వేల ఉద్యోగాల భర్తీని చేపడతామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉన్నందుకే ఇవాళ రాష్ట్రం సుభిక్షంగా ఉందని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడి రికార్డు స్థాయిలో పంటలు పడుతున్నాయని వివరించారు.అక్రమ సొమ్ము కోసం కుటుంబంలో గొడవలు : ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టారని ఆరోపించారు. రీడిజైనింగ్ పేరిట ప్రాజెక్టు స్థలాన్ని మార్చి ఎవరి కోసమో ఎక్కడికో తీసుకెళ్లారని, ప్రాణహిత- చేవెళ్లను పక్కకు పడేసి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని అన్నారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని విమర్శించారు. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ కుటుంబంలో గొడవలు పడుతున్నారని, ప్రజల సొమ్ము దోచుకున్న ఆ కుటుంబంలో పైసల కోసం కొట్లాట జరుగుతోందని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును మళ్లీ చేపట్టి ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇస్తామని తెలిపారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును మళ్లీ తుమ్మిడిహట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇస్తామని, ఆదిలాబాద్ జిల్లాలో మూతపడిన సిమెంట్ పరిశ్రమను పునరుద్ధరించే బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు.

# పంచాయతీ ఎన్నికలు

# - రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

మరికొన్నింటిలో ఉండటంలేదని పిటీషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అయినా 2011 జనాభా గణాంకాల ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించారన్నారు. రిజర్వేషన్లపై అభ్యంతరాలు చెప్పడానికి వీల్లేకుండా రాత్రికి రాత్రే నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. తామేమీ ఎన్నికలు నిలపాలని కోరడంలేదని, ప్రభుత్వం కనీస అధ్యయనం చేయకుండా రిజర్వేషన్లు ఖరారు చేశారని న్యాయవాదులు వాదించారు. ఒక గ్రామంలో ఒకే ఒక్క ఎస్టీ ఉంటే అతన్ని చేర్చుకోవడానికి పార్టీలు పోటీలు పడుతున్నాయన్నారు. ఎన్నికల పిటిషన్ వేయడానికి ప్రత్యర్థి కూడా లేరన్నారు. 2011 జనాభా గణాంకాలు తప్ప మరే ఇతరత్రా సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోలేమని, అందువల్ల 2011 జనాభా లెక్కల ప్రకారమే ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కేటాయింపు జరిగిందని రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు సీనియర్ న్యాయవాది కోర్టుకు తెలిపారు.

ప్రభుత్వం ఒకసారి రిజర్వేషన్లు ఖరారు చేసి తమకు జాబితా ఇచ్చిన తరువాత వాటిని అమలు చేయడం వరకే తమ బాధ్యత అని తెలిపారు. ఎస్టీలు లేని పంచాయతీ రిజర్వేషన్ల పరిధిలో ఉన్నట్లయితే ప్రస్తుతం ఎన్నికలు జరగవని, అయితే ప్రస్తుత ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తరువాత ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. వాదనలను విన్న ధర్మాసనం అధ్యయనం లేకుండా రిజర్వేషన్లు కల్పించిన మాట వాస్తవమే అయినప్పటికీ ఎన్నికల ప్రక్రియలో కోర్టు జోక్యానికి రాజ్యాంగ నిషేధం ఉందని తెలిపింది. సంబంధిత రిజర్వేషన్‌కు సంబంధించి వ్యక్తులు లేని విషయంలో ఎన్నికల సంఘం హామీ ఇస్తోందని, ఎన్నికల అయ్యాక పిటిషనర్ల అభ్యంతరాలను సంబంధిత యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లవచ్చని తెలిపింది. ఎన్నికల అనంతరం తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పిటిషనర్లకు అవకాశం ఉంటుందని, ప్రస్తుతం మాత్రం ఈ దశలో జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌పై విచారణను మూసివేసింది.పిటిషన్‌ను కొట్టివేసిన కోర్టు : పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల తగ్గింపు వ్యవహారంలో కలెక్టర్లందరినీ తొలగించాలా అంటూ బీసీ సంక్షేమ సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. రిజర్వేషన్ల అంశంలో వారిపై కోవారెంట్ పిటిషన్ ఎలా విచారణార్హమని, ఇందులో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. ఏవైనా అభ్యంతరాలుంటే చట్టపరంగా వెళ్లవచ్చని బీసీ సంక్షేమ సంఘానికి అనుమతించింది. బీసీ రిజర్వేషన్లను తగ్గించడంపై ప్రభుత్వ కార్యదర్శులతోపాటు 31 మంది కలెక్టర్లపై తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కోవారెంటో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ పి శ్యాంకోశీ, జస్టిస్ సుద్దాల చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. రిజర్వేషన్లు ఏ ప్రాతిపదిక 24 నుంచి 17 శాతానికి తగ్గించారన్నది వెల్లడించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. రిజర్వేషన్లను తగ్గిస్తున్నట్లయితే ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఎలాంటి సమాచారం లేకుండా కలెక్టర్లు రిజర్వేషన్లను ఖరారు చేశారన్నారు. రిజర్వేషన్ పాలసీ శాసనవ్యవస్థదని, కలెక్టర్లు తీసుకోరాదన్నారు. కోవారెంటో పిటిషన్ వేయడానికి వారేమీ ఎన్నికైన వారుకాదని కలెక్టర్లు అని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. కలెక్టర్లపై కోవారెంటో పిటిషన్ విచారణార్హం కాదన్నారు. వాదనలను విన్న ధర్మాసనం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేమంటూ పిటిషన్‌ను కొట్టివేసింది.

# నాలుగేళ్ల తర్వాత భారత్‌కు పుతిన్‌ఘన స్వాగతం పలికిన ప్రధాని మోదీ

భారత్ చిరకాల మిత్రదేశం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నాలుగేళ్ల తర్వాత రెండురోజుల పర్యటనలో భాగంగా దిల్లీ చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 6గంటలా 40 నిమిషాలకు ఆయన విమానం దిల్లీలోని పాలం విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ప్రధాని మోదీ అంతకుముందే పాలం విమానాశ్రయానికి చేరుకున్నారు. పుతిన్‌కు స్వాగతం పలికేందుకు ప్రొటోకాల్‌ను పక్కనపెట్టారు. స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి పుతిన్‌కు స్వాగతం పలికారు. విమానాశ్రయంలోనే ఏర్పాటు చేసిన కళాకారుల సంప్రదాయ ప్రదర్శనలను పుతిన్ తిలకించారు.

అనంతరం ప్రధాని మోదీ- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఒకేకారులో వెళ్లారు. గురువారం అధికారిక కార్యక్రమాలేవీ లేనప్పటికీ ప్రధాని మోదీ ఆయన గౌరవార్థం ఈ రాత్రి ఏర్పాటు చేసిన విందులో పుతిన్ పాల్గొంటారు. ఆయన పర్యటన సందర్భంగా పుతిన్‌కు ఇష్టమైన వంటకాలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

**ఫుడ్ మెనూ ఇదే!**

పుతిన్ తేలికగా జీర్ణమయ్యే, సంప్రదాయ వంటకాలను ఇష్టపడతారని జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో రష్యాలో పాపులర్ అయిన కాటన్ చీజ్, తేనె కలిపి చేసే టోవోరాగ్ వంటకాన్ని తింటారు. కౌజుపిట్ట గుడ్లు, తాజా పళ్లతో చేసే జ్యూస్ తీసుకుంటారు. ప్రొటీన్ కోసం చేపలను ఎక్కువగా తింటారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. స్టర్జియన్ చేప, గొర్రె పిల్ల మాంసం అంటే పుతిన్‌కు చాలా ఇష్టమట. చక్కెరతో చేసే పదార్థాలతోపాటు డెజర్ట్‌లపై ఆసక్తి చూపించరని తెలుస్తోంది. వాటికి బదులు టమోటాలు, దోసకాయలు వంటి కూరగాయలతో చేసే సలాడ్‌లను తీసుకుంటారు. చాలా అరుదుగా ఐస్‌క్రీమ్, పేస్ట్రీలు వంటివి తింటారట. అధికారిక డిన్నర్లలో ఎక్కువగా చేపలతో చేసే సూప్, మాంసాహారానికి ప్రాధాన్యమిస్తారని మీడియా కథనాలు పేర్కొన్నాయి.

శుక్రవారం భారత్- రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ప్రతీకార సుంకాల కారణంగా అమెరికాతో భారత్ సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో రష్యాతో ద్వైపాక్షిక వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామ్యం బలోపేతం కానుంది. పుతిన్ భారత పర్యటనను అమెరికా- ఐరోపా దేశాలు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

**శుక్రవారం షెడ్యూల్**

రష్యా అధ్యక్షుడు పుతిన్ శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో అధికారిక స్వాగతం అందుకోనున్నారు. పదకొండున్నరకు రాజ్‌ఘాట్‌ను సందర్శించి గాంధీ సమాధి వద్ద నివాళులు అర్పిస్తారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో భారత్- రష్యా శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఈ సందర్భంగా వ్యూహాత్మక రక్షణ, వాణిజ్య ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో జలాంతర్గామి లీజుకు సంబంధించిన ఒప్పందం కూడా ఖరారు కావచ్చని తెలుస్తోంది. ఆ ఒప్పందం విలువ దాదాపు రెండు బిలియన్ డాలర్లు అని సమాచారం. ఈ జలాంతర్గామి కోసం పదేళ్లుగా జరిగిన చర్చలు ఎట్టకేలకు పుతిన్ భారత పర్యటన సందర్భంగా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది.

**ఉక్రెయిన్ యుద్ధంపై చర్చ!**

ఈ భేటీలో ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు అంశం కూడా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ప్రధాని మోదీ- రష్యా అధ్యక్షుడు పుతిన్ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొంటారు. రష్యా ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే రష్యా టుడే న్యూస్ ఛానెల్‌ను పుతిన్ ప్రారంభిస్తారు. ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఇచ్చే అధికారిక విందులో ఆయన పాల్గొంటారు. శుక్రవారం రాత్రి 9.30 గంటలకు రష్యాకు తిరిగి పయనమవుతారు. పుతిన్ భారత పర్యటన వేళ దేశ రాజధాని దిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. స్వాట్ బృందాలు, స్నైపర్లను పెద్దఎత్తున మోహరించారు.

# భారత్- రష్యా ఏం చేయబోతున్నాయ్? పుతిన్ పర్యటనపై అమెరికా డేగ కన్ను!

: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటన వేళ ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టి భారత్ వైపే ఉంది. రెండు రోజుల భారత పర్యటన నిమిత్తం గురువారం సాయంత్రం ఆయన దిల్లీకి వస్తున్నారు. భారత్- అమెరికా మధ్య ట్రేడ్ అనిశ్చితి, రష్యాతో ఇంధన వాణిజ్యాన్ని ఇండియా కొనసాగిస్తున్న నేపథ్యంలో పుతిన్ పర్యటనపై అగ్రరాజ్యం డేగ కన్ను వేసినట్లు తెలుస్తోంది. దిల్లీలో పుతిన్ దిగింది మొదలు, వెళ్లేదాక అమెరికా విదేశాంగ వ్యవహారాల నిపుణులు అత్యంత నిశితంగా పుతిన్ పర్యటన అప్డేట్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

2022లో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత భారత పర్యటనకు పుతిన్ వస్తుండటం ఇదే తొలిసారి. రష్యా నుంచి ఆయిల్ కొంటున్నందుకు కొన్ని నెలల క్రితమే భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలు బాదింది. రష్యా నుంచి ఆయిల్ కొంటే ఊరుకునేది లేదని ట్రంప్ పదేపదే హెచ్చరికలు చేశారు. మరోవైపు రష్యాపైనా అమెరికా, ఐరోపా దేశాలు కఠిన ఆంక్షలను అమలు చేస్తున్నాయి. అయినా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని రష్యా ఆపడం లేదు. ఈ తరుణంలో పుతిన్ పర్యటన వేళ భారత్, రష్యాలు కుదుర్చుకునే ఒప్పందాలు, తీసుకునే నిర్ణయాల కోసం అమెరికా వేచిచూస్తోంది.

**ట్రంప్, పుతిన్ నడుమ భారత్**

2021 సంవత్సరం తర్వాత భారత పర్యటనకు పుతిన్ వస్తుండటం ఇదే తొలిసారి. నాటికి, నేటికి అంతర్జాతీయ సమీకరణాల్లో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు అమెరికా, నాటోలను లెక్క చేయకుండా చాలా దూకుడుగా రష్యా అధ్యక్షుడు పుతిన్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్‌లోని చాలా భూభాగాన్ని రష్యాసేనలు ఆక్రమించాయి. ఈ కఠిన సమయంలో ముడి చమురును కొనడం ద్వారా తమకు అపారమైన అమెరికన్ డాలర్లను అందించిన భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పుతిన్ ఆశిస్తున్నారు.

ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరి మరోలా ఉంది. 50 శాతం దిగుమతి సుంకాలతో భారత్‌ను లొంగదీసుకోవచ్చని ఆయన భావించారు. కానీ అది జరగలేదు. అమెరికాకు అనుకూలమా? వ్యతిరేకమా? ఏదో ఒకటి చెప్పేయండి అంటూ భారత్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. అయినా రష్యాతో స్నేహ బంధాన్ని భారత్ తెంచుకోలేదు. ఈ నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో పుతిన్ భారత పర్యటన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. దేశ ప్రజల ప్రయోజనాలే తమకు ఎక్కువని గతంలో భారత్ పలుమార్లు స్పష్టం చేసింది. పుతిన్ పర్యటన వేళ కూడా ఇదే దిశగా ఒప్పందాలు, నిర్ణయాలు ఉంటాయని విదేశాంగ వ్యవహారాల పరిశీలకులు అంచనా వేస్తున్నారు.ఈ ఏడాది అక్టోబరులో రష్యాకు చెందిన ముడి చమురు కంపెనీలు లూక్ ఆయిల్, రోస్‌నెఫ్ట్‌లపై అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో నవంబరు నుంచి రష్యా ఆయిల్ కొనుగోలును భారత్ బాగా తగ్గించింది. దేశంలోని 14 ఓడరేవులలోకి రష్యా చమురు నౌకల ప్రవేశంపై అదానీ సంస్థ నిషేధాన్ని అమలు చేస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారం ఉంది. ఇది కూడా రష్యా ముడి చమురు కొనుగోలును తగ్గించింది. ఇక రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు మూడు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోతాయనే అంచనా వెలువడింది. ఈ అప్‌డేట్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొంత శాంతించారు.అయితే ట్రంప్ ఇలాగే కూల్‌గా ఉంటారా? ఉండరా? అనేది పుతిన్ పర్యటన ముగిసిన తర్వాత తెలిసిపోతుంది. ఒకవేళ రష్యాతో చమురు అనుబంధాన్ని, రక్షణ రంగ సహకారాన్ని బలోపేతం చేసుకునే దిశగా భారత్ ఒప్పందాలు కుదుర్చుకుంటే, అమెరికా సీరియస్‌గా స్పందించే ఛాన్స్ ఉంది. ట్రంప్ మరోసారి భారత్‌పై సుంకాలు విధించినా ఆశ్చర్యపోనక్కర్లేదని పలువురు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాకు కోపాన్ని తెప్పించే నిర్ణయాలు, ఒప్పందాల దిశగా భారత్ ప్రస్తుతానికి అడుగులు వేయకపోవచ్చని వారు అంటున్నారు. అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన అమెరికాతో స్నేహాన్ని కాపాడుకుంటూనే, ఆపద కాలంలో ఆదుకునే రష్యాతో చెలిమిని నిలుపుకునే దిశగా లౌక్యంగా భారత్ ముందుకు సాగుతుందని విశ్లేషిస్తున్నారు.అమెరికా, నాటో దేశాల ఆంక్షల నేపథ్యంలో రష్యాకు చెందిన చమురు, సహజ వాయువు క్షేత్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలను సమకూర్చమని భారత్‌ను పుతిన్ కోరే ఛాన్స్ ఉంది. పుతిన్ వెంట వస్తున్న ప్రతినిధుల టీమ్‌లో ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా చమురు కంపెనీలు రోస్‌నెఫ్ట్, గాజ్‌ప్రోమ్ నెఫ్ట్ అధిపతులు కూడా ఉన్నారు. సోవియట్ యూనియన్ కాలంలో రష్యాలోని సఖాలిన్-1 ప్రాజెక్టులో భారత్‌కు చెందిన ఓఎన్‌జీసీ విదేశ్‌కు 20 శాతం వాటా ఉండేది. దాన్ని పునరుద్ధరించమని పుతిన్‌ను మోదీ కోరే అవకాశం ఉంది. దీర్ఘకాలం పాటు భారత్‌కు చమురు, సహజ వాయువును సరఫరా చేసే అంశంపై రష్యా అభిప్రాయాన్ని భారత్ తెలుసుకోనుంది. ప్రస్తుతం రష్యాతో భారత్ ఇంధన బంధాన్ని అమెరికా తప్పుపడుతోంది. ఈ నేపథ్యంలో అమెరికాను కవ్వించేలా బహిరంగ ప్రకటనలు వెలువడకపోవచ్చు.భారత్, రష్యాలు ప్రస్తుతం అమెరికా డాలరుతో పాటు తమతమ దేశాల కరెన్సీలలో వాణిజ్య లావాదేవీలు జరుపుతున్నాయి. రానున్న రోజుల్లో పూర్తిగా సొంత కరెన్సీల్లో వాణిజ్యం జరిపేలా వ్యవస్థలను ఏర్పాటు చేసుకునే అంశంపై పుతిన్, మోదీ చర్చించనున్నారు. అందుకే పుతిన్ వెంట రష్యాకు చెందిన స్బర్ బ్యాంక్ సీఈఓ ఇవాన్ నోసోవ్ వస్తున్నారు. వాణిజ్య లావాదేవీల ద్వారా రష్యాకు పెద్దమొత్తంలో భారత రూపాయలు చేరాయి. వాటితో భారత్‌లోని మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టాలని స్బర్ బ్యాంక్ యోచిస్తోంది.

## రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం.. మేం వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం: కేటీఆర్

నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల పారిశ్రామిక పార్క్‌లో పర్యటించింది.ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, అనుముల రేవంత్ రెడ్డి కాదని, ఆయన అవినీతి అనకొండ అని విమర్శించారు. కోట్లాది రూపాయల భూకుంభకోణంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల కోసం, పరిశ్రమల కోసం కేటాయించాల్సిన భూములను రేవంత్ రెడ్డి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను అమ్మి లక్షల కోట్ల రూపాయలు దోచుకుని ఆ సొమ్మును ఢిల్లీకి తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఢిల్లీకి నిధులు తరలించే ప్రయత్నాలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. గజం ధర రూ.లక్షన్నర పలుకుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.4,000కే అప్పగిస్తోందని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఒకచోట, హిల్ట్ పాలసీ పేరుతో మరొకచోట రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో పేదల గుడిసెలు కూల్చివేస్తున్నారని, కానీ పెద్దవాళ్లకు మాత్రం భూములు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు.

## ప్రపంచాన్ని వణికిస్తున్న మలేరియా... 2024లో 6.10 లక్షల మంది మృతి

కోట్ల మంది మలేరియా బారిన పడగా, 6.10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) తన వార్షిక నివేదికలో వెల్లడించింది. ఈరోజు విడుదల చేసిన ఈ నివేదిక, మలేరియా నిర్మూలన ప్రయత్నాలకు డ్రగ్ రెసిస్టెన్స్ (మందులకు లొంగని తత్వం) పెద్ద ముప్పుగా పరిణమించిందని హెచ్చరించింది.

గతేడాదితో పోలిస్తే కేసుల సంఖ్య 90 లక్షలు పెరిగింది. మరణాలలో 95 శాతం ఆఫ్రికా దేశాల్లోనే సంభవించగా, వీరిలో ఐదేళ్ల లోపు చిన్నారులే అధికంగా ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇక, ఆగ్నేయాసియా రీజియన్‌లో నమోదైన మొత్తం కేసులలో 73.3 శాతం మరణాలలో 88.7 శాతం భారత్‌లోనే ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఇది దేశంలో వ్యాధి తీవ్రతకు అద్దం పడుతోంది.మలేరియాపై పోరాటంలో కొన్ని సానుకూల అంశాలు ఉన్నప్పటికీ, సవాళ్లు తీవ్రంగా ఉన్నాయి. ఒకవైపు వ్యాక్సిన్‌ల వాడకం ద్వారా 2024లో 17 కోట్ల కేసులను, 10 లక్షల మరణాలను నివారించగలిగారు. మరోవైపు, ఆఫ్రికాలోని 8 దేశాల్లో మలేరియా మందులు పనిచేయకపోవడం, 48 దేశాల్లో దోమలు కీటకనాశకాలను తట్టుకోవడం వంటివి సమస్యను జఠిలం చేస్తున్నాయి. వాతావరణ మార్పులు, నిధుల కొరత కూడా నిర్మూలన కార్యక్రమాలను దెబ్బతీస్తున్నాయి."మలేరియా నివారణకు కొత్త సాధనాలు మనకు ఆశ కల్పిస్తున్నాయి. కానీ, పెరుగుతున్న కేసులు, డ్రగ్ రెసిస్టెన్స్, నిధుల కోత వంటి సవాళ్లు మనం సాధించిన పురోగతిని వెనక్కి నెట్టే ప్రమాదం ఉంది. అయినా పటిష్ఠమైన నాయకత్వం, సరైన పెట్టుబడులతో మలేరియా రహిత ప్రపంచాన్ని సాధించడం సాధ్యమే" అని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్-జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్... 18 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం

భావిస్తున్నారు.గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశ్‌కుతుల్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న పక్కా సమాచారంతో ఈ ఆపరేషన్ చేపట్టారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), సీఆర్పీఎఫ్ కోబ్రా కమాండోలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా దళాలు దీటుగా స్పందించాయి. చాలా గంటల పాటు సాగిన ఈ పోరులో తొలుత 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు ప్రకటించారు. గురువారం ఉదయం ఘటనా స్థలంలో జరిపిన గాలింపు చర్యల్లో మరో ఆరు మృతదేహాలు లభించడంతో మృతుల సంఖ్య 18కి చేరింది.

ఈ పోరాటంలో డీఆర్‌జీకి చెందిన హెడ్ కానిస్టేబుల్ మోను మోహన్ బడ్డి, కానిస్టేబుల్ దుకారు గోండే, జవాన్ రమేశ్ సోడీ కూడా మరణించారు. వారి మృతదేహాలను బీజాపూర్ హెడ్ క్వార్టర్స్‌కు తరలించి, ఉన్నతాధికారులు, తోటి జవాన్లు ఘనంగా నివాళులర్పించారు. ఘటనా స్థలం నుంచి భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర సింగ్ మీనా తెలిపారు. మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, సమీప అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు.

## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ: కేంద్రం

(హ్యూమన్ ట్రాఫికింగ్) కీలక కారణంగా ఉందని జైశంకర్ సభకు వివరించారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)తో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచారణ జరుపుతున్నాయని, పంజాబ్‌లో ఈ తరహా కేసులు అత్యధికంగా నమోదయ్యాయని తెలిపారు.ఎన్ఐఏ ఇప్పటివరకు 27 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్ట్ చేసిందని మంత్రి పేర్కొన్నారు. 132 మందిపై ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 7న హర్యానా, పంజాబ్‌లో ఇద్దరు కీలక ట్రాఫికర్లను, అక్టోబర్ 2న హిమాచల్ ప్రదేశ్‌లో మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసిందని జైశంకర్ వివరించారు.

## ప్రపంచంలో మన కరెన్సీకి విలువ లేదు- మోదీ విధానాల వల్లే రూపాయి పడిపోతుంది : ఖర్గే విమర్శలు

భారత కరెన్సీ రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో పడిపోవడంపై కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ప్రపంచంలోనే మన కరెన్సీకి విలువ లేకుకండా పోయిందని అన్నారు. అందుకు ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని ఆరోపించారు. గురువారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.' మోదీ ప్రభుత్వ విధానాల వల్లే రూపాయి బలహీనమవుతోంది. ఆ విధానాలు సరైనవి అయితే, రూపాయి పడిపోయేది కాదు. ఇది మన ఆర్థిక పరిస్థితి బాగోలేదని చూపిస్తోంది. మనం ఏది కావాలంటే అది చెప్పుకోవచ్చు, ఎంతైనా పొగడవచ్చు. కానీ రూపాయి పతనం దేశ నిజమైన ఆర్థిక పరిస్థితిని వెల్లడిస్తుంది. ప్రపంచంలో మా కరెన్సీకి విలువ లేదని ఇది స్పష్టం చేస్తోంది. 2014కు ముందు రూపాయి విలువ ఎందుకు పడిపోయిందో సమాధానాలు చెప్పాలని మోదీ ప్రశ్నించారు. ఈ రోజు మేం కూడా ప్రధాని మోదీని అదే ప్రశ్నిస్తున్నాం. ఆయన దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది' అని ఖర్గే అన్నారు.

**రూపాయి విలువ ప్రధాని వయసును దాటిపోయింది : కాంగ్రెస్ ఎంపీ**

కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ కూడా రూపాయి విలువ పడిపోవడంపై వ్యంగ్యంగా స్పందించారు. ప్రస్తుతం మన రూపాయి విలువ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వయసును దాటిపోయిందని అన్నారు. 2013లో రూపాయి విలువ పడిపోతుందని బీజేపీ నాయకుడు రవిశంకర్ చేసిన విమర్శలను చెప్పారు. రూపాయి విలువ పై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ వయస్సులను పోల్చుచూ రవీశంకర్ వ్యంగ్యంగా చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.

ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూపాయి పడిపోయినప్పుడు బీజేపీ చేసిన విమర్శలను గుర్తుచేశారు. 'అప్పుడు విమర్శించారు కదా ఇప్పుడు వారి సమాధానం ఏమిటి?' అని ప్రియాంక గట్టిగా ప్రశ్నించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.బుధవారం అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి రికార్డ్ స్థాయిలో క్షీణించింది. రూ.90కు మించింది. బుధవారం 19 పైసలు తగ్గి 90.15 వద్ద ముగిసింది. గురువారం కూడా డాలర్ పోలిస్తే మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడ్డిపోయింది. 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. మరికొన్ని రోజులు పాటు రూపాయి విలువ క్షీణించే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 90.70 నుంచి 90.91 మార్క్‌ను తాకనుందని అంటున్నారు.డాలర్ ప్రపంచవ్యాప్తంగా బలపడుతున్న దృష్ట్యా రూపాయి వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అమెరికా ఆర్థిక సంఖ్యలతో పాటు గ్లోబల్ బాండ్ యీల్డ్స్ పెరుగుదల కూడా డాలర్‌కు బలం చేకూర్చుతున్నాయి.భారత్-అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాల వల్ల రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది.

# పెద్ద వంగర బీఆర్ఎస్ కీలక నేత మాజీ ఎంపిటిసి మహమ్మద్ రహీం కాంగ్రెస్ పార్టీలో చేరిక.

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో

తొర్రూరు తొలి సమయం డిసెంబర్ 4పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బీఆర్ఎస్ కీలక నేత మహమ్మద్ రహీం2014 లో రాజకీయ ప్రస్థానం స్టార్ట్ చేసి 2014 నుంచి 19 వరకు ఎంపీటీసీగా తిరుగులేని నాయకుడుగా ఎదిగాడు తరువాత గ్రామంలో అవకాశాలు రాక ప్రజల్లో కలిసి ఎన్నో రకాల మంచి పనులు వాటర్ ప్లాంట్ నిర్మించడం ప్రజల కోసం సిసి రోడ్లు స్కూలుకు మౌలిక సదుపాయాలు స్టేజి హై స్కూల్ దగ్గర సొంత ఖర్చులతో బోరింగ్ ఏర్పాటు చేపించాడు వారి తండ్రిగారు చనిపోతే గుర్తుగా క్రికెట్ ఆటల పోటీలను నిర్వహించి ప్రథమ బహుమతిగా 25 వేల రూపాయలు అందించారు ఇదే విధంగా ప్రతి సంవత్సరం స్కూల్లో పోటీలకు విద్యార్థిని విద్యార్థులకు తలవైన శైలిలో ఆర్థిక సహాయం అందజేసినాడు గ్రామాల్లో ఎవరికి ఏమైనా అయితే సహాయపడి గ్రామంలో ముందుకు తీసుకెళ్లేవాడు వారి యొక్క కార్యకర్తలు తోపాటు చురుకుగా పనిచేసే ప్రజల మన్ననాలు పొంగిన నాయకుడు ఇలాంటి నాయకుడు అధికార పార్టీలో ఉంటే చాలా అభివృద్ధి పనులు జరుగుతాయి అని పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో చేరారు కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు మరియు పాలకుర్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డిల ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ లో చేరారు. తన 11 సంవత్సరాల రాజకీయ జీవితంలో 05 సంవత్సరాలు ఎంపీటీసీ గా పార్టీలో కొనసాగి తన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షతో మరియు ప్రజలకు అధికార పార్టీలో ఉండి సేవలు అందించాలని చేరాను అన్నారు, ధ్రుడసంకల్పంతో పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలు నియోజకవర్గ అభివృద్ధి కుంటూ పడిపోయేందుకు ఝాన్సీ రెడ్డిలకు చెడ్డ పేరు తీసుకువచ్చే నేతలే ఉండడం వల్ల ఝాన్సీ రెడ్డి మేడం అందరిని పక్కనపెట్టి అభివృద్ధి కోసం తాపత్రయపడి నన్ను పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది అన్నారు నేను ఆ పార్టీలో చేరి పార్టీకి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. అయితే చిట్యాల గ్రామంలో తన గురించి మంచి అభిప్రాయాలు ఉన్నాయి ప్రజలకు సేవ చేయాలి అని ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలు మహమ్మద్ రహీముద్దీన్ ను ఆహ్వానించినట్లు తెలుస్తోంది పార్టీలో చేర్చుకుంటే పెద్ద వంగర ప్రాంతమే కాకుండా నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి పదంలో నడిపిస్తారని ప్రజల్లో టాక్ నడుస్తోంది

ఇతను ఎంఎస్సీ బీఈడీ కంప్లీట్ చేసి వ్యవసాయం ఉన్నా గాని మంచి జీవితం భార్యా – షమీం ఎం ఏ బి ఈ డి పాప– సానియా6 తరగతి తరగతి బాబు –ఇమ్రాన్ ఒకటవ తరగతి ల కోసం 2009లో గ్లోబల్ కంప్యూటర్స్ మరియు సిసి కెమెరాల షాపు ప్రారంభించను అప్పటినుండి ఒడిదుడుకులను తట్టుకుంటూ తనదైన శైలిలో తొర్రూరు పట్టణ ప్రజలకు మరియు ఇతర ప్రాంత ప్రజలకు మంచి సర్వీసులు అందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో దిగ్గజం మరియు కంప్యూటర్లు లాప్టాప్ లు సంబంధించినవి మొత్తం తానే చూసుకునేవాడు గత 16 సంవత్సరాల అనుభవం గల వ్యక్తి తొరూరు పట్టణం నందు మంచి పేరు సంపాదించుకున్నాడు సేవా దృక్పధం తో రాజకీయాల్లోకి వచ్చిన ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే పార్టీలో చేరుతున్నానని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో దేశెట్టి వెంకట నారాయణ ఎండి అక్బర్ ఆవుల రవి వెంకన్న ఎండి యాకుపాషా మొగులగానే శ్రీను ఆవుల వెంకన్న సోమన్న శంకర్ ఎస్ఎంసి మాజీ చైర్మన్ లింగమల్లు మాజీ ఎస్ఎంసి చైర్మన్ మొగలగాని శ్రీను వల్లపు మొదలగువారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

# ఎమ్మెల్యేను కలిసిన నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



తొలి సమయం శ్రీరంగాపూర్ డిసెంబర్ 4శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామ పార్టీ నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో ఉన్నా పలు సమస్యల గురించి చర్చించారు. గ్రామపంచాయతీ ఎన్నికల గురించి కూడా చర్చించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గ్రామంలో ఏ సమస్యలున్న తీర్చిదిద్దే బాధ్యత నాదని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రం నాయుడు, తిరుపతయ్య, ఎల్ల స్వామి, పరశు రాం,రాజు యాదవ్, రాముడు, గోవిందు, విష్ణు, బాలబ్రహ్మం, శేఖర్ ,భరత్, వీరబ్రహ్మం ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సోమాజిగూడలో జరిగిన ఎ ఐ పి సి సమావేశంలో పాల్గొన్నడాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి.

### ఎ ఐ పి సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు







తొలి సమయం, వనపర్తి, డిసెంబర్ 04 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం స్పష్టమైన విజన్ 2047 దిశగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది.రాష్ట్రంలోని ఏఐపీసీ అన్ని విభాగాలకు రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రొఫెషనల్స్, ఎంటర్ప్రెన్యూర్స్,క్రీడాకారులు, యువత, ఇన్నోవేటర్స్ ఏఐపీసీ విభాగంలో ప్రతి ఒక్కరూ చేరి తెలంగాణ రైసింగ్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తున్నాను.

ఎ ఐ పీ సీ తెలంగాణ ప్రస్తుతం పలు కీలక రంగాలలో చురుకైన కార్యకలాపాలు నిర్వహిస్తూ బలమైన, సమగ్ర, భవిష్యత్ దృష్టితో కూడిన తెలంగాణ నిర్మాణం అనే ఒకే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.మన రాష్ట్ర అభివృద్ధికి మీ ప్రతి అడుగు విలువైనదే.తెలంగాణను కలిసి మరింత శక్తివంతం చేద్దాం... అభివృద్ధి దిశగా ముందుకు సాగుదాం

# దళిత మహిళ అభ్యర్థిపై అక్కసు ఎందుకు?

# ఎం.ఎల్. ఎ కక్ష్యపూర్తి రాజకీయాలు

తొలి సమయం, వనపర్తి, డిసెంబర్ 04మంగమల్లి ఎన్నికలే మీ అసమర్థతకు నిదర్శనం.
బి.ఆర్.ఎస్ బలపరిచిన కర్రోళ.స్వప్న గెలుపు ఖాయం.
గట్టు యాదవ్ జిల్లా అధ్యక్షులు.గోపాల్ పేట మండల కేంద్రములో జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మెన్ కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రీస్వామి,సర్పంచ్ అభ్యర్థి స్వప్న మరియు పెద్దింటి.వెంకటేష్ తో కలసి పత్రికా సమావేశంలో మాట్లాడారు గోపాల్ పేట మండలంలో ఇప్పటికే రెండు గ్రామాల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జీర్ణించుకోలేని ఎం.ఎల్.ఏ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు.
మండల కేంద్రములో జనరల్ స్థానంలో దళిత మహిళ కర్రోల.స్వప్న పోటీ చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ దళితులపై చిన్న చూపు చూస్తుందని ఇదేనే దళితులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రేమ అని గట్టు యాదవ్ ప్రశ్నించారు.
స్వప్నకి వస్తున్న ఆదరణను తట్టుకోలేక ఆమె భర్త భాస్కర్ ను కుంటి సాకులు చూపుతూ ఉద్యోగం నుండి సస్పెండ్ చేయడమే కాకుండా ఎన్నికలు పూర్తి అయ్యేవరకు గోపాల్ పేటలో ఉండరాదని నిబంధన పెట్టడం ఎం.ఎల్.ఏ చర్యలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు.



ఎన్ని ఆటంకాలు సృష్టించిన జనరల్ స్థానంలో దళిత మహిళను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని గోపాల్ పేట ప్రజలకు పిలుపు ఇచ్చారు.రెండేండ్లు మాయమాటలు చూపి కాలం గడిపినందుకు ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మేఘారెడ్డికి చుక్కలు చూపుతున్నారని అసహనంతో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను వేధించడం, ప్రలోభపెట్టడం చేస్తున్నారని విమర్శించారు.నిజంగా ఎం.ఎల్.ఏ సమర్థుడు అయితే తన సొంత గ్రామములో ఏకగ్రీవం ఎందుకు కాలేదని ప్రశ్నించారు.అభివృద్ధి,అభిమానంతో గెలవాలి కానీ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడితే అంతే ధీటుగా సమాధానం చెబుతామని హెచ్చరించారు.

గోపాల్ పేటలో ఒక షాడో ఎం.ఎల్.ఏ రాజకీయాలు చేస్తున్నారని వారికి తగిన రీతిలో సమాధానం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. సర్పంచ్ అభ్యర్థి స్వప్న మాట్లాడుతూ మాపై ఎం.ఎల్.ఏ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని నా భర్తపై వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు మాజీ వైస్ ఎం.పి.పి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, గంధం.పరంజ్యోతి,బాల్ చంద్రయ్య,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్,మంద.రాము, అనపటి.రాము,నందిమల్ల.సుబ్బు,తదితరులు ఉన్నారు.

# నిద్రమత్తు వీడని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ









తొలి సమయం, వనపర్తి, డిసెంబర్ 04ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా...సీఎం ఫోటో మార్చరా...?దసరా పండుగ నుంచి బయో కెమిస్ట్రీ పరీక్షలకు తీవ్ర అంతరాయంలక్షల రూపాయల ప్రజాధనంతో వెచ్చించిన జనరేటర్ నిరుపయోగం తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రంపై అధికారుల పర్యవేక్షణ కరువుసీఎం చిత్రపటంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్వనపర్తి జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిద్రమత్తు వీడటం లేదని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు.గురువారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం వెనక వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో ఉన్న తెలంగాణ డయాగ్నొస్టిక్ డిస్ట్రిక్ట్ హబ్ ను జెఎసి నాయకులతో కలిసి సందర్శించారు. టీ హబ్ లో నెలకొన్న సమస్యలపై రాచాల విలేకరులతో మాట్లాడుతూ.... వైద్య ఆరోగ్యశాఖ అధికారులు టి హబ్ పై పూర్తిగా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా... నేటికీ ఇంకా కెసిఆర్, హరీష్ రావులతో కూడిన ఫ్లెక్సీనే టీ హబ్ ముందు పెట్టడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అంటే అధికారులకు లెక్క లేదా? లేక వివక్ష చూపుతున్నారా అని ఫైర్ అయ్యారు.టీ హబ్ వ్యవహారం చూస్తుంటే ప్రభుత్వాన్ని ప్రజల్లో బద్నాం చేయాలని టీ హబ్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కుమ్మక్కై చేస్తున్న కుట్రలా అనిపిస్తుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.
హబ్ లో ఎంతో అధునాతన బయో కెమిస్ట్రీ యంత్రం చెడిపోతే నెలలు గడుస్తున్నా కూడా మరమ్మత్తులు చేయించడం లేదని, ఫలితంగా ప్రజలు, రోగులు వైద్య పరీక్షల కోసం ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్న కొందరు వైద్యుల వల్ల టీ హబ్ నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.
రూ.17 లక్షల ప్రజాధనం వెచ్చించి ఏర్పాటు చేసిన జనరేటర్ కూడా నిరుపయోగంగా మారిందని, ప్రస్తుతం సిటీ స్కానింగ్ ఎక్సరేలు తీయాలంటే ఉన్న జనరేటర్ సామర్థ్యం సరిపోవడం లేదన్నారు.
కరెంటు పోతే టీ హబ్ లో సేవలు నిలిచిపోయే దుస్థితి నెలకొందని, తక్షణమే ఈ హబ్ లోని బయో కెమిస్ట్రీ యంత్రాన్ని మరమ్మత్తులు చేసి, టీహబ్ కు అవసరమైన సామర్థ్యం కలిగిన జనరేటర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చిత్రపటాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టరును కోరారు.స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఉన్న నియోజకవర్గంలోనే ఈ విధంగా వివక్ష చూపడం అధికారుల విధుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, రమేష్ గౌడ్, నరేందర్ సాగర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో జోష్.. రెండు పంచాయతీలలో గట్టి పోటీ.

తొలి సమయం, ఇల్లందుడిసెంబర్, 04. ఇల్లందు నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి బలపరిచే అభ్యర్థులు అత్యధిక గ్రామపంచాయతీలను గెలుచుకుంటుందని మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ తెలిపారు. ఇల్లందు మండలం రొంపేడు న్యూడెమోక్రసీ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ శంకర్ దంపతులు పలువురుతో కలిసి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.

తిలక్ నగర్ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ నాయకులు న్యాయవాది సత్యనారాయణ.. బిఆర్ఎస్ లో చేరారు.. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరగా ఈ రెండు



పంచాయతీలలో ఈ పార్టీ మద్దతుతో ఎన్నిక పోటీగా జరగనుంది..రొంపేడులో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్



ప్రభుత్వం చేసింది ఏమీ లేక పంచాయతీ ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులు ఎవరు పోటీ చేస్తున్నారు అని వారిని భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

# నూతన విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు కు రెవ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం.

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 4 :**
రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన డిఇఓ గ మర్యాదపూర్వకంగా కలిసి బొకే మరియు శలువా తో ఘన సన్మానం చేశారు,ఈ సందర్భన్నీ ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం 66 మంది స్కూల్ అసిస్టెంట్లు, ఎస్ జి టీ లు మరియు గెజిటెడ్ ప్రధానో ఉపాధ్యాయులు పదవి విరమణ చెందుతున్నారు, వారందరికీ వెను వెంటనే పెన్షన్ మంజూరు ఉత్తరు లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గెస్ట్ ప్రధాన ఉపాధ్యాయులకు ఆర్జేడీ ల ద్వారా ఎలాంటి కాలయాపన లేకుండా పెన్షన్ ఉత్తరులు ఇప్పించాలని కోరారు. తమ శాఖ పరిధిలో ఉన్నటువంటి పెన్షన్ ర్స్ సమస్యలు పరిష్కరించాలని



అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శ గుగులోత్ కిషన్ నాయక్, గౌరవ అధ్యక్షులు సోమా గోవర్ధన్, మురళిదరస్వామి, రమేష్ బాబు, నిరంజన్ రెడ్డి, బాణాల గోవర్ధన్,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
శుక్రవారం 05 డిసెంబర్ 2025

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం-.... జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 4పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.పాల్గొన్నారు

పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.

పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, ఎన్నికల సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు తో కలిసి పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, సిపిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థుల అందరికి పరీక్షలు చేసి రుగ్మతలు ఉంటే ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కు పంపించాలి..

### బాల స్వస్థ కార్యక్రమం మరియు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీక్ష సమావేశం



**మహబూబాబాద్, డిసెంబర్.04**గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ , రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం మరియు డిస్టిక్ %జూ%ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న స్కూల్స్ ఉన్నవిద్యార్థులందరినీ పరీక్షించి, ఏమైనా రుగ్మతలు ఉంటే, జిల్లాలోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కు పంపించాలని, రిఫరల్ కేసులను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో గాని, ఎంజీఎం హాస్పిటల్ గాని పంపించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మానసిక రుగ్మతలు ఉంటే, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ వద్ద కౌన్సెలింగ్ తీసుకోవాలని, అదేవిధంగా పిల్లలకు దంతాల సమస్యలు ఉన్న, వినికిడి సమస్యలు ఉన్న, జిల్లాలోని ఎర్లీ ఇంటర్వెన్షన్స్ సెంటర్ కి పంపించి చికిత్సలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్,డాక్టర్ సతీష్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ఈఓ రామకృష్ణ, డి ఈ ఐ సీ సిబ్బంది, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా నాలుగు యాంటీనేటల్ చెకప్స్ చేయించుకోవాలి..

### డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి




**తొలి సమయం మహబూబాబాద్, డిసెంబర్.04**గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన మెటర్నల్ డెత్ రివ్యూ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ వైద్యాధికారులు, సూపర్వైజర్ స్టాఫ్ మరియు ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి యుపిఎస్సి తొర్రూరు, కురివి, ఇనుగుర్తి, తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు., గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణలో ప్రతి దశలోనూ అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా నాలుగు ఆంటీనేటల్ చెకప్‌లు(%ూచీజ%) చేయించుకోవాలని అన్నారు.

హై బీపీ, అనీమియా, అధికరక్తస్రావం వంటి ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలు రవాణా కోసం 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఎక్కడైనా మెటర్నల్ డెత్ సంభవించిన వెంటనే సంబంధిత సమాచారం %వీణ=% కమిటీకి తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు.హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి, ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో మరిన్ని మెటర్నల్ డెత్ ఘటనలు జరగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీవిద్య,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్స్ ప్రత్యూష, మౌనిక,సురేష్, సద్విజ,కె.వి రాజు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్రూం ఇళ్లు అక్రమంగా ఆక్రమించిన నాయకులకు జ్యుడీషియల్ రిమాండ్.

తొలి సమయం తొర్రూరు నవంబర్ 03గురువారం తొర్రూరు పట్టణంలోని గోపాలగిరి రోడ్డులో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమంగా ఆక్రమించుకొని నిరుపేదలను తప్పుదోవ పట్టిస్తున్న సిపిఎం పార్టీ నాయకులైన కొమ్మనబోయిన యాకయ్య మరియు బొల్లం అశోకులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా.. గౌరవ మెజిస్ట్రేట్ సిపిఎం పార్టీ నాయకులకు జ్యుడీషియల్ రిమాండ్ విధించగా.. నిందితులను,మహబూబాబాద్ సబ్ జైల్ కు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా త్వరలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమంగా ఆక్రమించిన మిగిలిన వారినికూడా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది అని తొర్రూర్ సబ్ ఇన్స్పెక్టర్ జి ఉపేందర్ తెలిపినారు.

## ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిక.





తొలి సమయం, వనపర్తి, డిసెంబర్ 04గోపాల్ పేట మండలం మున్ననూర్నారు గ్రామ ఇండిపెండెంట్ అభ్యర్థి ఎం.పుష్పలత గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.పుష్పలతతో పాటు మద్దిలేటి,బాలయ్య చేరారు.

గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మూడవసారి మున్న నూరు గ్రామ సర్పంచిగా బి.ఆర్.ఎస్ అభ్యర్థి విజయం సాగించాలని కోరారు నాయకులు సమన్వయంతో పనిచేసి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో నందిమల్ల.అశోక్,రైతు సమితి అధ్యక్షులు తిరుపతయ్య, మాజీ సర్పంచ్ శేఖర్,ఆనంద్, చంద్రశేఖర్,యాదగిరి,నాయకులు దేవర్ల.నరసింహ,నాగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కు నామినేషన్ వేసిన విజయలక్ష్మి



తొలి సమయం శ్రీరంగాపూర్ డిసెంబర్ 4శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన విజయలక్ష్మి %ం%/ దామోదర్ గౌడు సర్పంచ్ ఎన్నికకు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం తాను నామినేషన్ వేశానని, గ్రామ ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని ఆమె కోరుకున్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా సుర గౌని భారతి నామినేషన్



తొలి సమయం శ్రీరంగాపూర్ డిసెంబర్ 4 శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ గా సూరగౌని భారతి/ఎల్ల గౌడు నామినేషన్ వేయడం జరిగింది. వెంకటాపూర్ గ్రామానికి కావలసిన పనులను చేయడానికి తన వంతు కృషితో గ్రామానికి అభివృద్ధి చేయడానికి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది.

## బాలాజీ నగర్ లోనూ బిఆర్ఎస్ కి షాక్.



తొలి సమయం, ఇల్లందుడిసెంబర్, 04గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇల్లందు మండలంలో పలు పంచాయతీలలో పలువురు నాయకులు పార్టీలు మారుతూ ఆ పార్టీలకు జలక్ ఇస్తున్నారు.. బాలాజీ నగర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డు సభ్యులకు కోటి పలువురు నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పంచాయతీ నుంచి మాజీ సర్పంచ్ పాయం స్వాతి మరోసారి కాంగ్రెస్ మద్దతుతో బరిలో ఉన్నారు.

## ఆళ్లపల్లిలో న్యూడెమోక్రసీ అభ్యర్థుల నామినేషన్



తొలి సమయం, అల్లపల్లిడిసెంబర్, 04.సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ నుండి ఆళ్లపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బట్టు నందిని(ఫార్మా డీ) తోపాటు 9వ వార్డ్ అభ్యర్థిగా గొగ్గెల బొజ్జన్న,రామానుజ గూడెం .గ్రామపంచాయతీ 5వ వార్డ్ అభ్యర్థిగా గొగ్గెల రామయ్య గురువారం నామినేషన్ వేశారు. ఈకార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు బట్టు ప్రసాద్,బత్తిని సత్యం,మెస్సు గోపాల్, మండల నాయకులు పూణెం లక్ష్మణ్, వాగబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
శుక్రవారం 05 డిసెంబర్ 2025

# బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు





## రూ. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు సభ

## చివరి దశకు చేరిన ఏర్పాట్లు

తొలి సమయం,నర్సంపేట: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం నర్సంపేట పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభకు రానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తి దశకు చేరుకున్నాయి. ఎమ్మెల్యే, అధికారుల పర్యవేక్షణలో సభ ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. గతంలో ఇరువురి మధ్య ఉన్న దూరం దగ్గర కావడం, సీఎం అయ్యాక మొదటి సారి రేవంత్ రెడ్డి కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నర్సంపేటలో చేపడుతుండటంతో పార్టీ శ్రేణులు, డివిజన్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధికి కోట్ల రూపాయలు...

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొన్ని రోజుల కిందట నియోజక వర్గ వ్యాప్తంగా అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలతో సీఎంని కలిసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నర్సంపేట పర్యటనకు రావాలని కోరినట్లు తెలుస్తోంది. నర్సంపేట పట్టణంలో దాదాపు రూ. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. నర్సంపేట పట్టణం సహా నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధికి రూ.228 కోట్లు కేటాయించారు. రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.150 కోట్లతో మెడికల్ కాలేజ్, రూ.25 కోట్లతో నర్సింగ్ కాలేజ్, రూ.20 కోట్లతో నర్సంపేట పట్టణం మున్సిపాలిటీ విలీన గ్రామాలకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, సెంట్రల్ లైటింగ్, నర్సంపేట పోలీస్ స్టేషన్ నుండి నాగుర్ల పల్లె మాదన్నపేట వరకు సెంట్రల్ లైటింగ్, సీసీడబుల్ రోడ్డు నిర్మాణం, నర్సంపేట నుండి ముగ్ధంపురం- రాజపల్లె వరకు డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్, మహేశ్వరం లోపలికి సెంట్రల్ లైటింగ్ డబుల్ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.

వరంగల్ నుండి నర్సంపేటకు 4లైన్ల రోడ్డు.. రూ. 165 కోట్లు

వరంగల్ జిల్లా హెడ్ క్వార్టర్ నుంచి నర్సంపేట పట్టణానికి దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుంది. నర్సంపేట మీదుగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రవాణా నానాటికీ పెరుగుతూ వస్తోంది. పాకాల, గుంజేడు, కొమ్మాల దేవస్థానం వెళ్ళాలన్నా వరంగల్ నుండి నర్సంపేట ప్రధాన రోడ్డు పైనే వెళ్ళాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో పెరుగుతున్న జనాభా దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణ డిమాండ్ ఏండ్లుగా వినిపిస్తోంది. సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడే కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చాక సైతం రోడ్డు ఏర్పాటుపై ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రజల డిమాండ్ ని దృష్టిలోకి తీసుకుని 4 లైన్ల ప్రధాన రహదారికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.165 కోట్లు కేటాయించినట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. వీటితో పాటుగా నర్సంపేట నుండి పాకాల వరకు 10 కిలోమీటర్లు డబుల్ రోడ్డు రూ.17కోట్ల 28 లక్షలతో రోడ్డు నిర్మాణం, నెక్కొండ కేసముద్రం 12.10 కిలోమీటర్లు రూ.38 కోట్ల 74 లక్షలతో డబుల్ రోడ్డు నిర్మాణం, నర్సంపేట నుండి నెక్కొండ వరకు 18. 47 కిలోమీటర్లు రూ.56 కోట్ల 40 లక్షలతో డబుల్ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. నెక్కొండ గూడూర్ డబుల్ రోడ్డు పది కిలోమీటర్లు రూ.33కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

దారి మళ్లింపు..!

సీఎం బహిరంగ సభ నేపథ్యంలో పోలీసుల సూచన

నర్సంపేట నుండి కొత్తగూడ వైపు వెళ్ళే వాహనాలు నర్సంపేట - ఖానాపూర్ - పెద్దమ్మగడ్డ మీదుగా కొత్తగూడ వైపు వెళ్లాల్సిందిగా సూచించారు. చెన్నారావుపేట, నెక్కొండ రోడ్ లో నుండి మీటింగ్ కి వచ్చే వాహనాలు నెక్కొండ సెంటర్ - ద్వారకపేట రోడ్ - మహబూబాద్ రోడ్ - పాకాల సెంటర్ నుండి మీటింగ్ ప్లేస్ కి వెళ్లాల్సిందిగా సూచించారు. వరంగల్ రోడ్ నుండి వచ్చు వాహనాలు నెక్కొండ సెంటర్ - అంబేద్కర్ సెంటర్ - పాకాల సెంటర్ నుండి మీటింగ్ ప్లేస్ కి వెళ్లాల్సిందిగా

ఈ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పోలీసులు కట్టదిట్టం చేశారు.

# సుదిమల్ల గ్రామపంచాయతీలో సజావుగా సర్పంచ్ వార్డ్ మెంబర్ల నామినేషన్ పర్వం



తొలి సమయం, ఇల్లందుడిసెంబర్, 04.ఇల్లందు నియోకాకవర్గం, సుదిమల్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ ఇతరులు బలపరిచే అభ్యర్థులు , సుజమల్ల గ్రామపంచాయతీ కార్యాలయం లో నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ గ్రామపంచాయతీ కార్యాలయంలో సుదిమల్ల, బొజ్జాయిగూడెం , పూబల్లి వార్డులకు చెందిన అభ్యర్థులు నామినేషన్ లో పాల్గొన్నారు. సుదిమల్ల గ్రామ పంచాయతీ నుండి సర్పంచులుగా 5 గురు. వార్డు మెంబర్లుగా 8 మంది.బోజ్జాయిగూడెం సర్పంచిగా 3,వార్డు మెంబర్లుగా 12.పూబల్లి గ్రామపంచాయతీ నుండి సర్పంచిగా 2. వార్డు మెంబర్లు గా 8 గురు నామినేషన్ వేయడం జరిగింది, రేపు ఇంకా సర్పంచ్ గా,వార్డ్ మెంబర్లుగా నామినేషన్ వేసే అవకాశం ఉంది.

# కాణిపాకం-వినాయకుడు

**సత్య ప్రమాణాలకు నెలవుగా.. అసత్యాలు చెప్పేవారికి సింహస్వప్నంగా చిత్తూరు జిల్లా కాణిపాకం- శ్రీ వరసిద్ధి వినాయకుని ఆలయం భాసిల్లుతోంది. కాణిపాకం వద్ద బహుదా నది ఒడ్డున ఈ ఆలయం ఉంది. సర్వమత ఆరాధ్యుడుగా కాణిపాకం వరసిద్ది వినాయకుడు పూజలందుకుంటున్నారు. ఈ స్వామికి హిందువులే కాదు. ఇతర మతస్థులూ మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా స్వామివారి దర్శనార్థం నిత్యం వందల సంఖ్యలో ముస్లింలు రావడం విశేషం. దేవుడు ఒక్కడే అన్న నిదర్శనం ఇక్కడ కనిపిస్తుంది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో సైతం ఇతర మతస్థులు పాల్గొంటారు. క్షేత్రచరిత్ర/ స్థలపురాణం: సుమారు 1,000 ఏళ్ల కిత్రం ఈ ఆలయ నిర్మాణం జరిగినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. పూర్వం విహారపురి అనే గ్రామంలో ధర్మాచరణ పరాయణులైన ముగ్గురు గుడ్డి, మూగ, చెవిటి వాళ్లుగా జన్మించారు. కర్మఫలాన్ని అనుభవిస్తూ.. ఉన్న పొలాన్ని సాగు చేసుకొంటూ జీవించేవారు. ఒక దశలో ఆ గ్రామం కరవు కాటకాలతో అల్లాడింది. గ్రామస్థులకు కనీసం తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా దొరకని దుస్థితి నెలకొంది. కరవును జయించాలని సంకల్పించిన ముగ్గురు సోదరులు తమ పొలంలో ఉన్న ఏతం బావిని మరింత లోతు చేయాలనుకున్నారు. ఆ మేరకు బావిలో తవ్వుతుండగా ఓ పెద్ద బండరాయి అడ్డుపడింది. దాన్ని తొలగించే యత్నంలో పార రాయికి తగిలి రాయి నుంచి రక్తం చిమ్మింది. రక్తం అంగవైకల్య సోదరులను తాకగానే.. వాళ్ల వైకల్యం తొలగింది. జరిగిన ఈ విచిత్రాన్ని తెలుసుకున్న గ్రామస్థులు ఆ స్థలానికి వచ్చి బావిని పూర్తిగా తవ్వి పరిశీలించారు. బావిలో 'గణనాథుని' రూపం కన్పించింది. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో దాన్ని పూజించి స్వామివారికి కొబ్బరికాయలు సమర్పించారు. స్వామికి గ్రామస్థులు సమర్పించిన కొబ్బరికాయల నీరు 'కాణి'భూమి( కాణి అంటే ఎకరం పొలం అని అర్థం) మేర పారింది. అప్పట్నుంచి విహారపురి గ్రామానికి 'కాణిపారకరమ్' అన్న పేరు వచ్చింది. కాలక్రమంలో అదే 'కాణిపాకం'గా మారిందని ప్రశస్తి.**



కాణిపాకం వరసిద్ధి వినాయకుడు సత్య ప్రమాణాల దేవుడిగానూ ప్రసిద్ధికెక్కారు. స్వామివారి ఎదుట ఎవరైనా తప్పుడు ప్రమాణం చేస్తే.. వారిని స్వామియే శిక్షిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. వ్యసనాలకు బానిసలైన వారు (తాగుడు, దురలవాట్లు) స్వామివారి ఎదుట ప్రమాణం చేస్తే వాటికి దూరం అవుతారని భక్తుల నమ్మకం. అసెంబ్లీలో సైతం రాజకీయ నేతలు 'కాణిపాకం'లో ప్రమాణం చేద్దామా? అని సవాల్ విసురుకోవడం స్వామి మహిమను చెప్పకనే చెబుతోంది..!

నిత్యం పెరిగే స్వామి: వరసిద్ధి వినాయకుడు నిత్యం పెరుగుతున్నాడు. దీనికి ప్రత్యక్ష నిదర్శనం ఉంది. యాభై ఏళ్లనాటి వెండి కవచం ప్రస్తుతం స్వామివారికి సరిపోవడం లేదు. 2002 సంవత్సరంలో భక్తులు స్వామివారికి విరాళంగా సమర్పించిన వెండి కవచం సైతం ప్రస్తుతం స్వామివారికి ధరింపచేయడం సాధ్యం కావడం లేదు.

కాణిపాకం శివ-వైష్ణవ క్షేత్రంగా భాసిల్లుతోంది. ప్రధాన గణనాథుని ఆలయం దగ్గర్నుంచి అనుబంధ ఆలయ నిర్మాణాలకు సంబంధించి విశిష్ట పురాణ ప్రాధాన్యం ఉంది. ఒకే చోట వరసిద్ధి వినాయకస్వామి ఆలయం, మణికంఠేశ్వర, వరదరాజులు, వీరాంజనేయ స్వామి వారి ఆలయాలున్నాయి.

బ్రహ్మహత్యా పాతక నివారణార్థం: స్వయంభువు వరసిద్ధి వినాయకస్వామి గుడికి వాయువ్య దిశగా ఉన్న మణికంఠేశ్వరస్వామి ఆలయం ప్రధాన ఆలయానికి అనుబంధ నిలయం. దీన్ని 11 వ శతాబ్దంలో చోళరాజు కుళొత్తుంగ మహారాజు నిర్మించినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. బ్రహ్మహత్యా పాతక నివ ృత్తి కోసం శివుడి ఆజ్ఞ మేరకు ఈ ఆలయం నిర్మించారట! అద్భుత శిల్పకళ ఈ ఆలయం సొంతం. ఇక్కడ మహాగణపతి, దక్షిణామూర్తి, సూర్యుడు, షణ్ముఖుడు, దుర్గాదేవి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆలయ గాలి గోపురం, ప్రాకార మండపాల్లో శిల్పకళ ఉట్టిపడే దేవతామూర్తుల ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. లోపల మరగదాంబిక అమ్మవారి గుడి ఉంది. ఇక్కడ సర్పదోష నివారణ పూజలు చేస్తారు. ఏటా అమ్మవారి ఆలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు: మణికంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రతి గురువారం దక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేస్తారు.

సర్పదోష పరిహారార్థం.. వరదరాజస్వామి ఆలయ నిర్మాణం

స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి వరదరాజస్వామి ఆలయ నిర్మాణం జరిగింది. గణనాథుని ఆలయానికి ఎదురుగా ఉన్న ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి పురాణాల్లో ఓ కథ ప్రచారంలో ఉంది. జనమేజయ మహారాజు చేపట్టిన సర్పయాగ దోష పరిహారానికిగానూ శ్రీ మహావిష్ణువు ఆజ్ఞ మేరకు ఇక్కడ వరదరాజస్వామి ఆలయం నిర్మితమైనట్టు చెబుతారు. ఆలయంలోని మూలవిరాట్ ఆకారంలో సుందరశిల్ప కౌశల్యం ఉట్టిపడుతుంది. ఆలయంలో నిత్యం సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తుంటారు.

పంచామ ృతాభిషేకం టిక్కెట్ ధర: రూ. 550

సేవాఫలితం: స్వామివారిని పంచామ ృతాలతో అభిషేకం చేయడం పుణ్యఫలం. ఈ సేవల్లో పాల్గొనడం వలన అన్ని కష్టాలు తొలగుతాయి.

గణపతి హెూమం టిక్కెట్ ధర: 500

సేవాఫలితం: 'కలౌ చండీ వినాయకః' అంటే ఈ కలియుగమున పిలవగానే పలికే దేవతలు.. చండి(దుర్గా), గణపతి. మన దైనందిన జీవితంలో ఎన్నో విఘ్నాలు, ప్రతి పనికి పోటీ, ఏదో ఒక ఆటంకం జరగవచ్చు. అన్ని విఘ్నాలను అధిగమించాలి. అంటే గణపతిని అగ్నియుక్తంగా పూజించాలి. స్వామివారి సన్నిధిలో గణపతి హెూమం చేసుకోవడం వల్ల విఘ్నాలు తొలగిపోతాయి. సకల శుభాలు కలుగుతాయి.

గణపతి మోదకపూజ టిక్కెట్ ధర: 300

గణపతి పురాణంలో సహస్రనామాల్లో 'మోదక ప్రియాయనమః' అని ఉంది. మోదకం అంటే కుడుములు అని అర్థం. హిందువులు ఏ శుభకార్యం చేయాలన్న ముందుగా వినాయకుడికి కుడుములు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆలయంలో గణపతి మోదక పూజ చేయడం వల్ల స్వామివారి అనుగ్రహం పొందుతారు.

సహస్ర , వ్రతపూజ టిక్కెట్ ధర: రూ. 150, రూ. 58

సేవాఫలితం: 'కలౌ గణేశ' స్మరణాముక్తి అన్న నానుడిని అనుసరించి స్వామివారికి 1008 నామాలు అర్పించడం వల్ల విశేషఫలం కలుగుతుంది.

మూల మంత్రార్చన టిక్కెట్ ధర: రూ. 300

సేవాఫలితం: వినాయకుని గణాధిపతిగా నియమించిన తర్వాత.. అక్కడ విష్ణుమూర్తి దర్శనమిచ్చారు. వినాయకుడు విష్ణువు చేతిలోని సుదర్శన చక్రాన్ని తీసుకున్నాడు. విష్ణువు అడిగినా తిరిగి ఇవ్వలేదు. దీనికి బదులుగా ఏదైనా వరం కోరుకొమ్మని విష్ణుమూర్తి అంటే త్రినేత్రములు గల శిరస్సు కావాలని గణపతి కోరతాడు. అప్పుడు విష్ణుమూర్తి బ్రహ్మదేవుని సహాయంతో నారికేళాన్ని స ృష్టించి ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే గణపతిని అవాహనం చేసి నారికేళంతో పూజిస్తే మహాగణపతి సంతుష్ఠి చెందుతారు. సకల విఘ్నాలు తొలగి సుఖశాంతులు కలుగుతాయి.

సంకటహార గణపతి వ్రతం టిక్కెట్ ధర: రూ. 151

సేవాఫలితం: గణేశ పురాణంలో ఈ వ్రతానికి విశేష స్థానం కల్పించారు. దీన్ని శ్రీ క ృష్ణుడు, బ్రహ్మదేవుడు తదితరులు ఆచరించారు. సంతానం, వ్యాపార అభివ ృద్ధి, సకల విఘ్నాలు తొలగడం, ముఖ్యంగా కోర్టు వ్యవహారాల్లో జయం కలగడానికి దీన్ని ఆచరిస్తారు.

పూలంగి సేవ టిక్కెట్ ధర: రూ. 1,000

సేవాఫలితం: వివిధ రకాలైన పుష్పాలను గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, స్వామివారికి విశేష పుష్పాలకంరణ చేస్తారు. రంగుల పుష్పాలతో స్వామివారిని పూజించడం వల్ల లక్ష్మీ అనుగ్రహం, సౌభాగ్యం కలుగుతాయి.

అక్షరాభ్యాసం టిక్కెట్ ధర: రూ. 116

సేవాఫలితం: చదువుల తండ్రి వినాయకుడు. అలాంటి వినాయకుడి ఆలయం వద్ద అక్షరాభ్యాసం చేసుకుంటే పిల్లల చదువులు వ ృద్ధి చెందుతాయని భక్తుల నమ్మకం. ఆలయంలో నిత్యం అక్షరాభ్యాసం జరుగుతుంటుంది.

అన్నప్రాసన టిక్కెట్ ధర: రూ.116

సేవాఫలితం: పిల్లలకు అన్నప్రాసనం, విశిష్ఠరోజున చేస్తారు. విఘ్నాలను తొలగించే వినాయకుని ఆలయంలో అన్నప్రాసన చేయడం శుభం. ఇక్కడ అన్నప్రాసన చేయడం వల్ల పిల్లలకు జీవితంలో మంచి జరుగుతుంది. మొదటి పూజలు అందుకునే వినాయకుడి ఆలయంలో అన్నప్రాసన చేస్తే మంచిదని పురాణాలు చెబుతున్నాయి.

వివాహ ఆహ్వానపత్రికలకు పూజలు టిక్కెట్ ధర: రూ. 51

సేవాఫలితం: వివాహం చేసుకునే నూతన జంటలకు సంసార జీవితంలో ఎలాంటి ఒడిదొడుకులు జరగకుండా ఉండాలని వినాయకుని చెంత పూజలు చేస్తారు.

దిన పత్రిక
తొలి సమయం

శుక్రవారం 05 డిసెంబర్ 2025

# మ్యారీడ్ బ్యూటీ స్టన్నింగ్ లుక్ వైరల్

దివ్య ఖోస్లా కుమార్ తాజా చిత్రం 'సావి' ప్రస్తుతం థియేటర్లలో ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఈ చిత్రం విజయం గురించి చర్చ సాగుతుండగానే.. దివ్య ఖోస్లా కుమార్ ఇన్ స్టాలో వేవ్స్ క్రియేట్ చేస్తోంది. దివ్య తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ప్రఖ్యాత గ్రాజియా మ్యాగజైన్ కవర్ పేజీ కోసం దివ్య ఖోస్లా కుమార్ ఇచ్చిన ఫోజులు గుబులు రేపుతున్నాయి. దివ్య ఖోస్లా స్వతహాగానే గట్సీ అండ్ డేరింగ్ గాళ్. దానికి తగ్గట్టుగానే తాజా ఫోటోషూట్ లో స్ట్రైకింగ్ ఫోజులతో కట్టి పడేస్తోంది. దివ్యా సొగసైన శైలిని అందంగా ఎలివేట్ చేయడంలో ఫోటోగ్రఫీ పనితనాన్ని ప్రశంసించి తీరాలి.

దివ్య అద్భుతమైన ఫ్లోరల్ ఫ్రాకు ధరించిన స్టిల్.. దానికి పూర్తి భిన్నంగా మరో రెండు రకాల డిజైనర్ దుస్తుల్లోను దివ్య అందంగా కనిపించింది. ఇందులో తూనీగ తరహాలో దివ్య స్పెషల్ లుక్ కూడా ఎంతో ఇంప్రెస్సివ్ గా కనిపిస్తోంది. మేకప్ ఆర్టిస్ట్ శ్రద్ధా నాయక్, హెయిర్‌స్టైలిస్ట్ నికితా మీనన్ దివ్య స్టైలింగ్ కి అదనపు ఎలివేషన్ ఇచ్చారు. తాజా ఫోటోషూట్ నుంచి అందమైన డిజైనర్ ఫోటోలపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి స్నాప్ వెనుక ఉన్న కళాత్మక ప్రయత్నాన్ని అభినందిస్తూ లైక్ లు, వ్యాఖ్యలతో పోస్ట్‌ను నింపారు. అభినయ్ డియో దర్శకత్వం వహించిన 'సావి' చిత్రంలో దివ్యా ఖోస్లా కుమార్ ప్రధాన పాత్రలో నటించారు. అనిల్ కపూర్, హర్షవర్ధన్ రాణే తదితరులు నటించారు. విశేష్ ఫిల్మ్స్ – టి-సిరీస్ ఫిల్మ్స్ పతాకాలపై ముఖేష్ భట్, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విశాల్ మిశ్రా, జావేద్-మోహ్సిన్, పియూష్ శంకర్, అర్కాదీప్ కర్మకర్ ఈ చిత్రానికి స్వరకర్తలు. చిన్మే సలాస్కర్ సినిమాటోగ్రఫీ అందించారు. షాన్ మొహమ్మద్ ఈ చిత్రానికి ఎడిటింగ్ అందిస్తున్నారు. దివ్య ఖోస్లా కుమార్ ప్రముఖ నిర్మాత, టి సిరీస్ అధినేత భూషణ్ కుమార్ సతీమణి అన్న సంగతి తెలిసిందే. పలు తెలుగు చిత్రాల్లోను దివ్య నటించారు.



# రెండేళ్ల ప్రయాణం ఇప్పుడు సెట్ అయిందా?

బాలీవుడ్ లో లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు రాణీ ముఖర్జీ బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. కొంత కాలంగా అమ్మడు ఉమెన్ సెంట్రిక్ చిత్రాలపైనే ప్రత్యేకంగా దృష్టి పెట్టి పనిచేస్తోంది. బాక్సాఫీస్ వద్ద సోలో నాయికగా ఎదుగుతోంది. గతేడాది మార్చిలో రిలీజ్ అయిన %-%ఛటర్జీ వర్సెన్ నార్వే%-% చిత్రంతో మంచి విజయం అందుకుంది. అయితే ఇంతవరకూ మళ్లీ కొత్త చిత్రాన్ని పట్టాలెక్కించలేదు. సరైన కథలు కుదరకపోవడంతో ఏడాది పాటు విరామంలో ఉంది. ఈ గ్యాప్ లోఎన్నో కథలు వింది. అయితే తుదిగా రెండేళ్ల పాటు తనతో పాటు జర్నీ చేసిన షోనాలీ బోస్ తో కొత్త చిత్రం చేయడానికి రెడీ అవుతుంది. ఈ విషయాన్ని రాణీ ముఖర్జీ అధికారంగా ప్రకటించింది. గత రెండేళ్లగా షోనాలీ తో రాణీ ముఖర్జీ స్టోరీకి సంబం ధించిన చర్చలు జరుగుతున్నాయి. తుదిగా ఇద్దరి మధ్య తాజాగా కథా చర్చలు ముగిసాయి. ఇదొక ఫ్యామిలీ డ్రామా, భావోద్వేగాలకు పెద్ద పీట వేసిన స్టోరీగా చిత్ర వర్గాలు చెబుతున్నాయి. దీంతో సినిమాపై అంచనాలు బాగానే క్రియేట్ అవుతున్నాయి. గతంలో డ్రామా, క్రైమ్ థ్రిల్లర్ చిత్రాల్లో తనదైన మార్క్ వేసింది. %-%మర్దానీ%-% లాంటి సినిమా మంచి గుర్తింపును తీసుకొచ్చింది. మళ్లీ కొన్నాళ్ల గ్యాప్ అనంతరం ఎమోషన్ కంటెంట్ ని ఎంపిక చేసుకోవడం అమ్మడికి కెరీర్ ప్లస్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నా. ఇవన్నీ పూర్తి చేసి సెప్టెంబర్ లో సినిమా ప్రారంభిం చాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జంగ్లీ పిక్చర్స్ నిర్మిస్తుంది. అతి త్వరలోనే ప్రాజెక్ట్ కి సంబంధించి అన్ని వివరాలు అధికారికంగా వెల్లడి కానున్నాయని తెలుస్తోంది. అయితే ఏడాది కాలంగా ఎలాంటి సినిమాలు చేయకుండా రాణీ ముఖర్జీ కథలపైనే ఇంతగా ఫోకస్ చేయడం పై చిన్నపాటి విమర్శలు కూడా తెరపైకి వస్తున్నాయి. సక్సెస్ ల్లో ఉన్నా నెమ్మదిగా సినిమాలు చేయడం, కమర్శియల్ చిత్రాలకు దూరంగా ఉండటం మార్కెట్ పై ప్రభావాన్ని చూపిస్తాయన్న విమర్శలు ఇటీవల మొదలయ్యాయి. మరి వీటికి రాణీ ఎలాంటి ముగింపు ఇస్తుంది? అన్నది చూడాలి.



# అంతం లేని రష్మిక పోరాటం ఇది!

నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక రేంజ్ రెట్టింపు అయిన తరుణం ఇది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి ప్రమోట్ అయింది. అక్కడ నిలదొక్కుకోవడంపై సీరియస్ గా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వ్యక్తిగతంగా తని తాను ప్రమోట్ చేసుకుంటూ అటెన్షన్ డ్రా చేస్తుంది. టాలీవుడ్ ఎలా క్లిక్ అయిందో? అదే విధానాన్ని బాలీవుడ్‌లోనూ అమలు పరుస్తూ నిలదొక్కుకుంటు ంది. కాకపోతే? అక్కడి ట్రెండ్ కి తగ్గట్టు తయారై! తనదైన ప్రత్యేకతని చాటుతుంది.అయితే 'నటిగా పరిశ్రమకి వచ్చిన తర్వాత ఎక్కువ పోరాటం చేయాల్సి వస్తోందా? వచ్చే క్రమంలో పోరాటం చేసారా? అంటే పోరాటం గురించి పెద్ద క్లాసే తీసుకుంది. 'జీవితంలో ఎప్పుడూ ఓ పోరాటం చేస్తూనే ఉండాలి. నటిగా చిత్ర సీమలోకి అడుగు పెట్టడానికి ముందు ఒకరకమైన యుద్ధం చేస్తే వచ్చాక మరో రకమైన యుద్ధం చేయాల్సి ఉంటుంది. పోరాటం అనేది ఒక్కో దశలో ఒక్కోలా ఉంటుంది.నటిగా అడుగు పెట్టాలంటే ముందుగా ఇంట్లో వారితో పోరాటం చేయాలి. నేను ఈ రంగంలో రాణించగలను. ఆ సత్తా నాకుందని వాళ్లని నమ్మించగలగాలి. కెరీర్ ఆరంభంలో నాకు అదొక పెద్ద యుద్ధంలా ఉండేది. కొన్ని సినిమాలు చేసి నటిగా నిరూపించుకున్నాక ఇప్పుడా మరో రకమైన పోరాటం చేయాల్సి వస్తుంది. ఎలాంటి పాత్రలు ఎంచుకోవాలి? ఎలాంటి సినిమాలు చేయాలి? టైమ్ మేనేజ్ మెంట్ ఎలా చేయాలి? ఇలా చాలా వాటిపై యుద్ధం చేయాల్సి ఉంటుంది.జీవితంలో ప్రతీ దశ ఓ పోరాటంగానే సాగుతుంది. ఎవరి స్థాయిలో వారు ప్రతీ ఒక్కరూ పోరాటం చేయాల్సిందే' అని తెలిపింది. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే ప్రస్తుతం పాన్ ఇండియా చిత్రం 'పుష్ప-2'లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవలే అమ్మడు యూనిట్ తో జాయిన్ అయింది. అంతకు ముందు పలు బాలీవుడ్ సినిమాల షూట్ లో బిజీగా గడిపింది. ఇప్పుడా షూట్స్ నుంచి ఫ్రీ అయింది. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల పాటు 'పుష్ప-2' లో బిజీ అవుతుంది. బాలీవుడ్ లో 'యానిమల్' లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ కూడా పూర్తి చేసింది. ఇంకా పలు హిందీ ప్రాజెక్ట్ లు అమ్మడి చేతిలో ఉన్నాయి.



# సౌత్ కు దొరికిన కొత్త అందం



టాలీవుడ్ లో హీరోయిన్ల కొరత ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. కొత్త ముఖాలు వస్తుంటాయి, కానీ అందులో నిలదొక్కుకునే వారు చాలా తక్కువ. కేవలం గ్లామర్ ఉంటే సరిపోదు, దానికి తగ్గ నటన కూడా తోడవ్వాలి. ఇప్పుడు ఇండస్ట్రీలో సరిగ్గా ఇదే పాయింట్ మీద ఒక పేరు గట్టిగా వినిపిస్తోంది. ఆమె మరెవరో కాదు, భాగ్యశ్రీ బోర్సే. తక్కువ టైమ్ లోనే తనకంటూ ఒక స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంటూ దూసుకుపోతోంది.రీసెంట్ గా వచ్చిన 'కాంత', 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాలు ఆమె కెరీర్ గ్రాఫ్ ను ఒక్కసారిగా మార్చేశాయి. సాధారణంగా ముంబై నుంచి వచ్చిన హీరోయిన్లకు మన నేటివిటీ పట్టుకోవడం కష్టం. కానీ భాగ్యశ్రీ మాత్రం పక్కా తెలుగు పల్లెటూరి అమ్మాయిలా కనిపించడం ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. గ్లామర్ డాల్ గా మాత్రమే కాకుండా, ఎమోషనల్ సీన్స్ లోనూ ఆమె పండించిన హావభావాలు చూసి జనాలు ఫిదా అవుతున్నారు. కొత్తగా వచ్చిన వారికి స్టార్ హీరోల పక్కన నటించడం అంటే కొంచెం భయంగానే ఉంటుంది. పైగా రవితేజ, దుల్కర్ సల్మాన్, రామ్ పోతినేని లాంటి ఎనర్జిటిక్ స్టార్స్ పక్కన స్క్రీన్ షేర్ చేసుకోవడం అంత ఈజీ కాదు. కానీ భాగ్యశ్రీ మాత్రం వారి ఎనర్జీకి ఏమాత్రం తగ్గకుండా చాలా కాన్ఫిడెంట్ గా నటించింది. సీనియర్ హీరోల ప్రజెన్స్ ఉన్నా, తన పాత్ర వరకు న్యాయం చేస్తూ ప్రత్యేకంగా కనిపించడం ఆమెలోని ప్రతిభకు నిదర్శనం.తెలుగు తెరకు అందం, అభినయం కలబోసిన హీరోయిన్ల అవసరం ఎప్పుడూ ఉంది. గతంలో శ్రీదేవి, సౌందర్య, అనుష్క, సమంత లాంటి వారు ఆ స్థాయిని సెట్ చేశారు. ఈ మధ్య కాలంలో ఆ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు భాగ్యశ్రీ ఎంచుకుంటున్న పాత్రలు, ఆమె నటన చూస్తుంటే.. భవిష్యత్తులో ఆ లోటును భర్తీ చేసే సత్తా ఆమెకు ఉందనిపిస్తోంది. కేవలం పాటల కోసమే కాకుండా, పర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న పాత్రలే ఆమెను వెతుక్కుంటూ వస్తున్నాయి.సోషల్ మీడియాలో కూడా ఇప్పుడు ఈ బ్యూటీకి ఫాలోయింగ్ పెరిగింది. గత రెండు సినిమాల్లో ఆమె నటన చూసిన నెటిజన్లు, సౌత్ సినిమాకు దొరికిన కొత్త ఫేస్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో ఆమె వీడియోలకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, ఆడియెన్స్ ఆమెను ఎంతగా ఓన్ చేసుకున్నారో అర్థమవుతుంది.

# చావు భయం మార్చేసింది.. నభా నటేశ్ ఎమోషనల్



కన్నడ భామ నభ నటేష్ తెలుగులో అనేక సినిమాల్లో నటించింది. కానీ చెప్పుకోదగ్గ హిట్ అంటే ఒకటి కూడా లేదు. ఆమె నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమా హిట్ అయినా సరే ఈమెకు పెద్దగా అవకాశాలు రాలేదు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఉండే ఈ భామ... గత కొంతకాలంగా సోషల్ మీడియాకు దూరమైపోయింది. అయితే ఆమె ఏదో బిజీగా ఉండి ఉంటుంది అని అందరూ అనుకున్నారు. కానీ తాజాగా ఆమె తనకు జరిగిన రోడ్డు ప్రమాదం గురించి సోషల్ మీడియాలో అనౌన్స్ చేయడంతో అందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారు. రోడ్డు ప్రమాదం కారణంగానే తను సినిమాలు చేయడం లేదని చెప్పిన ఆమె సమాధానం గురించి మరోసారి గుర్తు చేసుకుంటూ అప్పుడు చనిపోతానేమో అనే అంతలా భయం వేసిందని చెప్పుకొచ్చింది. తనకు ఈ రోడ్డు ప్రమాదం నుంచి కోలుకోవడానికి ఏడాది పైగా పట్టిందని ప్రస్తుతానికైతే అంతా బాగానే ఉంది. పూర్తిగా కోలుకున్నాను అని చెప్పుకొచ్చింది. కానీ ప్రమాదం జరిగిన సమయంలో చనిపోతానేమో అనేలా భయం వేసిందని సోషల్ మీడియాలో ప్రమాదం గురించి చాలా రోజులకు ప్రకటించాను. కానీ ఈ ప్రమాదం వల్ల నరకం అనుభవించారంటూ ఆమె కామెంట్లు చేసింది.నా భుజం ఎముక విరిగింది. చాలా సర్జరీలు చేయాల్సి వచ్చింది. దాని వల్ల చాలా ఇబ్బంది పడ్డాను. కానీ ఇలాంటివి జరిగినప్పుడే మన జీవితంలో నిజంగా మనల్ని ఎవరు ఇష్టపడుతున్నారు అనే విషయం తెలుస్తుందని చెప్పుకొచ్చింది. ప్రమాదం జరిగిన తర్వాత ఇప్పుడు శారీరికంగా అలాగే మానసికంగా కూడా దృఢంగా తయారయ్యానని ఆమె చెప్పుకొచ్చారు. ఇక ఈ రోడ్డు ప్రమాదం కారణంగా ఎన్నో మంచి అవకాశాలు కోల్పోయాను. కానీ దాని గురించి ఎప్పుడు బాధపడలేదని ఎందుకంటే కెరియర్ డబ్బు అనే విషయాల కంటే ఒక మనిషి ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమని తన నమ్ముతున్నానని ఆమె పేర్కొన్నారు. ఇక గతంలో సోషల్ మీడియా కూడా ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చేదాన్ని కానీ ఇప్పుడు అది లాస్ట్ ప్రిఫరెన్స్ అయిపోయింది అంటూ ఆమె కామెంట్స్ చేసింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101